
# పెద్దకథ




'యివాళ సాయంకాలం మనింటికి వాళ్లూ, వీళ్లూ వస్తారు: కాస్త నర్ది నలుగురూ కూర్చునేందుకు చోటు చెయ్యాలి.' అంది రాణి ప్రొద్దున్నే యేడు గంటలకి బెడ్ టీ అందిస్తూ.

'వాళ్లూ, వీళ్లూ' అంటే అంతర్వేది తీర్థప్రజ అంతమూకవచ్చి పడుతుందన్న సంగతి అప్పుడే పసిగట్టాడు వెంకట్రావు. యీ భూగోళాన్ని గోళీకాయనీ, పసిఫిక్ మహాసముద్రాన్ని మసాలాటాంకనీ పోల్చడంలో యేదో అలంకార ముందని చదువుకొన్నాడు చిన్నప్పుడు. అలాంటి అలంకారాలు రాణికి బాగావచ్చు. అసలు అవి లేనిదే మాట్లాడదు.

కాబట్టి 'వీళ్లెవరు?' అన్నాడు మర్చి [illegible]

'మహా తెలివిగా వీలుంటుంది: వెనకే యిప్పుడింక వీళ్లేదనుకొని చేసేదేంలేదు. అందరికీ ఆహ్వానపత్రికలు వెళ్లిపోయాయి—బాండ్ పేపరుమీద గిల్టు అక్షరాలతో!'

'ఈ యింటి యజమానిని నేను: నా యిష్టంలేకుండా యీ యింట్లో అడుగు పెట్టడానికి అడ్డమైనవాళ్లకీ యెలా వీలవుతుందో చూస్తాను.'

'యీ యింటి యజమానురాలిని నేను: నా యిష్టంతో వస్తున్నారు వాళ్లు. ఆ వచ్చే అడ్డమైన వాళ్లని మీరు నిలువునా నిలబడి నిరభ్యంతరంగా చూడండిగాని, కాస్త యిల్లు వట్టాలి!'

'వాళ్లెవరూ!'

'మిమ్మల్ని [illegible] [illegible] [illegible] [illegible] కొంచెం [illegible]

[illegible] అంగా ఉండమని ప్రార్థన. అప్పుడు ఊర్లో 'ఇటాలియన్ స్టయిలు పెళ్లి' సినిమా ఆడుతోందిట. అలా యెవరో నన్ను కలిసి యేహోటల్లోనో మంచిమాట చేసుకొని, 12 గంటల షో చూసి మూడింటికి తిరిగిరండి.'

'నాన్సెన్స్! యింతకన్నా ఘోరమైన అన్యాయం, అక్రమం యింకోటుండదు. రోజురోజుకీ మరీ నీ జులుం యెక్కువౌతోంది!'

'యేమిటైందిప్పుడు?'

'కట్టుకున్న మగాడికి తిండిపెట్టకుండా ఊరిమీదకి తరమడం, నాన్సెన్సు, అక్రమం, అన్యాయం, జులుం కాకపోతే, పతివ్రతా లక్షణం యేమిటి?'

'యిలా యింతకుముందు [illegible]

యింది కాదు ? యింట్లో చేస్తాను; ఉండమంటే వినిపించుకోకుండా యెవరో బాల్యమిత్రులు, ప్రాణస్నేహితులు, అరోప్రాణాలు. వచ్చారని హోటళ్లని సేవించినప్పుడు యీ మాటలు గుర్తులేవేమిటి?'

'ఆ సందర్భం వేరు; పైగా నాయిష్టం మీద నేను బయటతినడం వేరు; నువ్వు పొమ్మనడం వేరు. ఏమైనాసరే, నేను యింట్లోంచి అంగుళం బయటికి కదలను ! ఆపైన యింట్లో యీ సర్దడం వ్యవహార యేమిటో అంతు తేలుస్తాను !'

రాణి కొంచెంసేపు మాట్లాడ్లేదు. తలవంచుకుని నిలబడింది.

'యివాళ నాకు తలనొప్పిగా ఉంది; నేను తినడంలేదు. పైగా వాళ్లందరూ వస్తామంటే, సరేనన్నాను. యిల్లంతా యిలా ఉంటే బాగుండదు, సర్దాలి. యీ హడావిడిలో తీరికవదు; నామాట వినండి, ప్లీజ్.' రాణిస్వరం మారింది. కళ్లు బ్రతిమలాడాయి.

వెంటనే వెంకట్రావు మూడ్ మారింది. అలాంటి సందర్భాల్లో ఉన్నట్టుండి, దగా చేసేస్తూంటుంది, వెంకట్రావు మూడ్. మారిపోయిన మూడ్ని తిట్టుకుంటూ పక్కనుంచి లేచాడు.

పదిగంటలవేళ బయటపడ బోతుంటే, రాణి మళ్లీ మొదలు పెట్టింది. మొదలు పెట్టేముందు వాతావరణం తయారు చేయడం రాణి కలవాటు. షర్టు వగైరా అందిస్తుంది. డబ్బు జేబులో పెడుతుంది. 'మంచినీళ్లు కావాలా' అంటుంది. అక్కర్లేక పోయినా ప్రక్కన పెడుతుంది.

ఆ వాతావరణం చూడగానే యేదో రాబోతోందని, 'ఊ, కానియ్యి' అన్నాడు రావు, బయటకిపోయే తొందరలో.

'ఊ, ఏమిటి కానివ్వాలి ?' అదోలా నవ్వింది రాణి.

'యెందుకీ ముసుగులు, పరదాలు ! రెండేళ్లు కాపరంచేసిన పెళ్లాంపిల్లని ఆ మాత్రం పుస్తకంలా చదివెయ్యలేకపోతే యీ చదువు, ఉద్యోగం అన్నీ హుసేన్ సాగర్లో కలిపేయొచ్చు !'

'అంత గొప్పగా అర్థం చేసుకునే కాబోలు యీ మాటలు, పనులు !'

'సెక్రెటరీ గొప్పగా వదిలావుగాని, నువ్వు చెప్ప దల్చుకున్న దేమిటో వెంటనే చెప్పెయ్య. యెంత వేదయినా సరే, వినడానికి సిద్ధంగా ఉన్నాను.'

'యేంలేదు. మీరు మూడుగంటలకల్లా తిరిగివచ్చి, యింటిపట్టున ఉండి, కాస్త అందరికీ అవో యివో యిబ్బంది కలక్కుండా సర్దుబాటు చెయ్యడంలో సహాయపడాలి.'

'అంతే, యింటికొచ్చిన సుందరమ్మకి సోడా, వెంకాయమ్మకి గద్దెడు వేరు సెనక్కాయలు, శైలజకి సెనగపప్పు, పద్మావతికి పిడతకింద పసాలా సెనగలు, బంగారమ్మ మనమడికి బిసుండలు, యిలాంటి పన్నీ సప్లై చేసే బేరర్ ఉద్యోగానికి నియమించావన్న మాట ! చాలా బాగుంది ! యీ జీవిత మింతటితో ధన్యమైంది ! యింక సెలవు పుచ్చుకోవచ్చు.'

'అదికాదు ; వాళ్లందర్నీ యింటికి పిల్చినప్పుడు వాళ్ల వీలుబాట్లు మనం చూడకపోతే, ఆ అవమానం మనదిగాదూ !'

'వాళ్లందర్నీ నేనేం పిలవలేదు ; పైగా 'మన' ఉన్నచోటల్లా 'నా' అని సవరించమని సలహా !'

'నా అవమానం మీది కాదేమిటి ?'

'లాజిక్ బాగుంది గాని, మూడుగంటలకి రావడానికి నాకు వీలుగాదు. నీ క్కావలసిన పన్నీ చూడ్డానికి అప్పారావున్నాడు, అప్పి ఉంది. యింకా పైన కావల్సొస్తే, యింకో నలుగుర్ని కిరాయికి మాట్లాడాను. లన్నట్టు నేను వహాట్లాడేదేమిటి ? నువ్వే కుదుర్చుకో.'

'రాలేక పోవడానికి యేమిటో అంత రాచకార్యం సెలవురోజున కూడా ?'

'సెలవెందు కిచ్చారు ? యివాళ మాకు రష్మీ పండగ. రూపాయి స్ట్రైకు. పైగా యితర క్లబ్బుల్నించి అతిథులు కూడా వస్తున్నారు ! యిలాంటిరోజు మళ్లీ జన్మలో రాదు ! ఏమయినా సరే తిరిగి రాత్రి తొమ్మిది గంట లయిందాకా యీ యింట్లో అడుగు పెట్టను. అప్పటికి మీ సమావేశాలు, చర్చలు అన్నీ ముగిసి అంతా యెక్కడిదక్కడ మామూలుగా ప్రశాంతంగా ఉండాలి.'

'అంతే నన్నమాట. కానీండి !' రాణి లోపలికి పోయింది.

యిన్నాళ్టికి చాలా కటువుగా, నిర్భయంగా రాణికి ఆమె ఉండాల్సిన హద్దులు చూపించి, గిరగీసి అందులో ఉంచగలిగి నందుకు చాలా గర్వంగా ఉంది. యెప్పుడో ఒకప్పుడు; అప్పుడప్పుడు తన ఆధిక్యతని, అధికారాన్ని యింట్లో బుజువుచేసుకుంటూండక పోతే మగాడన్నవాడు, ఆడదానికి లొంగి, బానిసయిపోయి అరమైలులోతు దిగిపోతాడన్నది రావు సిద్ధాంతం. అలాంటి సమయం యిప్పుడొచ్చింది. తననితాను ఎస్సర్ట్ చేసుకో గలిగాడు. యింకేం కావాలి ?

'ఏమిటండీ, క్రిందికి చూడకుండా ఛాతీ అంత యెత్తు పెట్టుకు నడుస్తున్నారు?' జోకేశాడు సుబ్బారావు. వెంకట్రావు కున్న ఆరో ప్రాణాల్లో సుబ్బారావొకడు.

'చూడండి, జీవితం మొత్తం మీద మహా రసవంతమైన సమయాలు బహు కొద్దిగా వస్తాయి. అవి వచ్చీ రాగానే అట్లా బిగించి పట్టుకొని మన మేలుకి ఉపయోగించుకోవాలి. అలాంటి దివాళ ఒకటొచ్చింది. యిట్టే రెక్క పుచ్చుకొని ఉపయోగించుకున్నాను. చాలా సంతోషంగా ఉంది.'

'నన్నూ పంచుకోనివ్వండి, మీ చాలా సంతోషాన్ని !'

'మహిళా సంక్షేమ మంటూ భారత ప్రభుత్వం మొదలెట్టినప్పట్నుంచీ, అది కాస్తా పురుష సంక్షోభానికి యీజీక్వల్టు అయి కూర్చుంది. ఊరూరా, వాడవాడా కార్మికోద్యమంలాగ, మహిళా సంఘాలు, సమావేశాలు, ఉపన్యాసాలు, రేడియోల్లో బాకా ఊదడం - ఒకటే బోర్!'

'యిదంతా నాంది; యిహ ప్రస్తావన కానివ్వండి.'

'రాణి నన్ను యింట్లో కట్టేయాలని చూసింది. నాన్నెన్నని లేచి వచ్చేశాను.'

'హుష్, కాస్త నెమ్మదిగా అనండి. రమ వింటుంది !'

'యింట్లోనే ఉన్నారేమిటి ?'


'యింట్లోనే ఉంది. సాయంకాలం జరగబోయే వాళ్ల మహిళా మండలి మొట్టమొదటి సాధారణ సంఘ అసాధారణ సమావేశానికి యే చీర కట్టుకోవాలో, యే ముడి వేసుకోవాలో, యే బొట్టు దిద్దాలో, కళ్ళకి రంగు యెక్కడిదాకా పట్టించాలో ఆలోచిస్తోంది. అన్నట్టు ఓ శుభ వార్త! యివాళ మన కింట్లో భోజనం లేదు! ఆవిడ తయారుగావడం హడావిడిలో నన్ను బయట తినమంది.'

హెడన్‌సా




మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును





నెలకు రు. 25/– మా త్రమే. తేలిక వాయిదా లపై చెల్లించి, ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు పొందండి. ప్రపంచఖ్యాతిగల, ఆకర్షణీయం, శక్తివంతం, పనులనట్టి అత్యద్భుత 'వరల్డ్‌వాయిస్' పోర్టబుల్ 3 బ్యాండ్, పియానో టైప్ స్విచ్ డయల్ లైట్‌గలది. ఎక్కువ అమ్మకంలోవుంది. త్వరపడండి. మీ ఆర్డరు నేడే పంపండి

ALL WORLD AGENCY
Kalyanpura, Delhi-6.



ప్రత్యేక చికిత్స

Licenced under M. & T. P.
Act — Rule (83)

వీర్యస్తంభనము :– నరాల బలహీనత పోయి మంచిశక్తి కల్గుటకు పైకి మర్దనకు తైలం 1 సీసా రూ 27/-. పైకం ముందుగా పంపాలి.

డా. రత్నం సన్స్, (Estd 1904)
అంబపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం ప్ర.



తెల్లవెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చును. మొదట తెల్ల వెంట్రుకలునల్లనిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/–

Bengal Ayurved Bhawan (55)
P. O. Katri Sarai, (Gaya)


# ఘెరావ్

'నా పనీ అంతే! ఆవిడలా బయటకి పొమ్మనగానే మహా సంతోషమైంది లెండి. యింతకన్నా పర్వదిన మెక్కడినుంచొస్తుంది? పదండి, క్లబ్ కేసి వెళ్దాం. యివాళ లాంగెస్ట్ సెషన్ వెయ్యాలి!'

యిద్దరూ క్లబ్‌కి చేరగానే అక్కడ అప్పటికే రామశాస్త్రి, కృష్ణమూర్తి, షౌకత్ ఆలీ, నారాయణరావు, హనుమంతరావు, నరసింహారావు, జాకబ్, అల్తాఫ్ హుసేన్, జాన్ సుందర్రావు, పీటర్ మనో రంజన్, సయ్యద్ మహమ్మద్ ఇర్షాద్ హుసేన్ అష్రఫ్, సత్యవీర వెంకట శివశితా రామాంజనేయరాజు, మొదలైన బంధుమిత్ర గణమంతా చేరారు.

'మా ఆవిడ అధ్యక్షోపన్యాసం వ్రాసుకొని రిహార్సలేస్తోంది, అందుకు నన్ను బయటికి పొమ్మంది!' అన్నాడు సిద్దారెడ్డి.

'పొద్దున్నుంచి జమా ఖర్చులు లెక్క చూస్తోంది గాని యిప్పటివరకూ అంతు బట్టలేదు! చివరికి ఆ విసురంతా నా మీద చూపెట్టింది!' నవ్వాడు కామరాజు గుప్త.

'సాయంకాలం సభలో మా బేగం ఘజల్ పాడుతుందిట! అందుకని వారం రోజుల్నించీ నా కింట్లో నిద్రలేదు!' — షౌకత్ ఆలీ.

'మీ బేగం ఘజల్ అయితే, మా బేగం లలితశాస్త్రీయ గానం! దారులు వేరుగాని గమ్యం ఒక్కటే!' — రామశాస్త్రి.

ఒకరు కెమెరా యేర్పాట్లో ఉంటే, మరొకరిది టీ యేర్పాటు! మొత్తానికి స్త్రీ జనమంతా హడావిడిగా ఉన్నారు.

'ఏమయితేనేం, యింతటి అద్భుతావకాశాన్ని మనకిచ్చి యిలా అఖండ రమ్మీ కార్యక్రమం యేర్పాటు చేసుకో తోడ్పడిన అందరి శ్రీమతులకి యీ క్లబ్ తరఫున కృతజ్ఞతాభినందన అందజేస్తూ ఓ తీర్మానం ఆమోదించి వాళ్ల సమావేశారంభ సమయానికి అందిస్తే!' అన్నాడు మూర్తి.

'అదలా ఉంచి యీ సందర్భాన్ని మనం సెలబ్రేట్ చెయ్యాలి!' అన్నాడు నరసింహారావు

అందరూ బ్రిలియంటని మెచ్చుకున్నారు. చిల్డ్ కింగ్ ఫిషర్ బీర్ గ్లాసుల్లోకి ప్రవహించింది. ఎవరి ఓపికల్నిబట్టి వాళ్లు బ్రిడ్జి, రమ్మీ, ఫ్లాష్ టేబుల్సు ముందు కూలబడ్డారు. స్నాక్స్, హాట్ నట్స్ వగైరా రావడం ఆగకుండా యేర్పాటు చేసే బాధ్యత వెంకట్రావుదయింది.

వెంకట్రావు, మూర్తి, రాజు, రెడ్డి, చౌదరి, జాన్, అష్రఫ్, ఆలీ కలిసి రమ్మీ ఆడుతున్నారు.

'యింతకీ యీ సమావేశంలో యీ మహిళామణులంతా చర్చించి తీర్మానించేదేమిటో?' డ్రావేసిన అష్రఫ్ మొదలెట్టాడు.

'యీ యిరవైఒకటి జూన్ పంధొమ్మిది వందల అరవైయేడు, బుధవారం సాయంకాలం భారత కాలమాన ప్రకారం నాలుగున్నర గంటలకి, అఖిల ప్రేంనగర్ మహిళా మండలి తొలి సాధారణ సంఘ అసాధారణ సమావేశం, స్వంత భవనాలు లేని కారణాన తాత్కాలికంగా యేర్పాటు చేయబడిన చోట జరిగి,

'పశ్చిమ ఆసియాలో యిజ్రాయిల్ దురాక్రమణని గుర్తించి,

'భారత దౌత్యోద్యోగులపట్ల చైనీయుల అసభ్య ప్రవర్తనని చర్చించి,

'నాలుగో పంచవర్ష ప్రణాళికలో చలన చిత్రోద్ధరణకై కేటాయించిన నిధుల్ని విమర్శించి,

'సెకడ్రెపే చలనచిత్రంలో ఆఫ్రికన్ల కభ్యంతరకరమైన దృశ్యాలు పరిశీలించి,

'యీ భారతదేశంలో మహిళల పురోగమనాన్ని ప్రతిఘటించే అభివృద్ధి నిరోధక శక్తుల్ని నిరసించి,

'వారంరోజుల క్రితం బూల్‌చంద్ షాప్‌లో కొచ్చిన విజయ్‌లీన్ ఫ్లాక్ పీసెస్‌ని సందర్శించి

'రెండు రోజులక్రితం యెవడో కాలేజీ అబ్బాయితో పరారయిన కన్యకాపరమేశ్వరి గురించి గుస గుసించి—

'సదరు ఇజ్రాయల్ దురాక్రమణ తక్షణం విరమించాలని,


'సదరు అసభ్యకర ప్రవర్తనకి పరిహారంగా చైనీయులు డెబ్బైకోట్లమందీ, భారతీయులు యాభైకోట్లమందికి విడి విడిగానూ, కలిసి క్షమాపణ వేడుకోవాలనీ.


'సదరు ప్రణాళికలోని సదరు నిధుల్ని నాలుగురెట్లు చేసిందాకా ఆజన్మాంత నిరశన వ్రతం ఆతర్వాత అగ్నిప్రవేశం చేయగలమని భారత ప్రభుత్వాన్ని బెదిరించాలని!

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం,
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్‌రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13, Aligarh

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

నెలకు రు. 25 వంతున చెల్లించి టెలిటోన్ ట్రాన్సిస్టర్ పొందండి ఈ ట్రాన్సిస్టర్ పగులని చిన్నసైజు ప్లాస్టిక్ క్యాబినెట్‌లో బిగించబడినది. ధర రు. 165/- మాత్రమే. 2 యేండ్ల పూచి వ్రాయండి.
TOKYO Television CO, (WAPM(
POST BOX 1307, Delhi—6.

రిజిష్టర్డు నెం. 2174 స్థాపితము 1938

కేటలాగు ఉచితము.
శ్రీ సదాశివ గోల్డు కవరింగ్ వర్క్స్
H.O. [illegible]

# ఫెంరావ్

'సదరు చలనచిత్రంలో అభ్యంతరకరమేమీ లేనందున దేశమంతా ఉచితంగా ప్రదర్శించాలని,

'సదరు అభివృద్ధి నిరోధక శక్తుల్ని చీల్చి చెండాడేందుకు, మహిళా రక్షణాదళాల్ని యేర్పాటుచేసి, తద్వారా స్త్రీలలో ఉద్యోగావకాశాలు పదింతలు చెయ్యాలని,

'సదరు బ్లాక్ పీసెస్ కొనిచ్చేదాకా భర్తల్నెవర్నీ దగ్గిర జేరనియ్యకూడదనీ, స్నేహితుల్తో సినిమాలకి, పేకాట్లకి వెళ్ళకుండా అడ్డుకోవాలనీ,

'సదరు అబ్బాయి గురించీ, అమ్మాయి గురించీ సభ్యులందరూ వీలయినప్పుడల్లా, వీలుచేసుకొని, ఆలోచిస్తూ, మాట్లాడుతూ, చర్చిస్తూ, తెలియనివాళ్ళకి చెబుతూ, యికమీదట అలా యెవరన్నా చెయ్యాలనుకొనేవాళ్ళకి ఉపయోగపడేందుకుగాను కావల్సిన సమాచారం, ఫోటోలు సేకరించి కూర్చాలనీ, తీర్మానించడమైనది!' రామశాస్త్రి వల్లించాడు

'డ్రాఫ్ట్ వినాదేలాగుందే?' అలీ అడిగాడు.

'నాదికాదు; మా శ్రీమతిది. వాళ్ళనాన్న పెద్ద డిప్లొమాట్. ఆవిడ వ్రాసేది అలాగే ఉంటుంది.'

'అసలు, మనకీ ఓసంఘముండాలండీ. జనాభాలో మైనార్టీలం మనం. అధిక సంఖ్యాకులకే ఉండగాలేంది, మనకుండటే తప్పేమిటి? కాస్త గొప్పచెప్పుకోడానికి యిలాంటిదేదో ఉండాలి!'

'యీ క్లబ్ చాందేమిటి?'

'క్లబ్ అంటే బూర్జువా కంపు కొడ్తోంది! చక్కగా 'అఖిల ప్రెంసగర్ పురుషుల సంఘం' అంటే అది మోడర్న్‌గా ఉంది.'

'అయితే. యీ సంఘంలో కార్యకలాపాలుగూడా సరిగ్గా ఆధునిక సంఘాల్లోలాగే ఉండాలి. నినాదాలు, బల్లగుద్దడం, జండాలు, కాగితాల తోరణాలు, ఊరేగింపు, వేడెక్కే ఉపన్యాసాలు, ఉద్రేకపూరితమైన పాటలు అంతా ఒకటొరకంగా ఉండాలి. క్లబ్ సాంవత్సరిక తద్దినాల్లాగా పావుగంటకొకటి చొప్పున తాగితేనేగాని మెలకువుండనట్టుండకూడదు!' హుషారుగా అన్నాడు పీటర్ మనోరంజన్.

'అంతా మీ మీ ఆటలుకట్టేసి ఇలా వేదికముందు కూర్చో ప్రొసీడ్.' మూర్తి సంఘసమావేశానికి సన్నద్ధుడై రెండు బ్రిడ్జి టేబుల్స్ కలిపి వేదిక తయారుచేసి దాని మీదో కుర్చీవేసి అందర్నీ పిల్చాడు.

మహిళామండలి అసాధారణ సమావేశం ధర్మమా అని, ఆరోజు క్లబ్‌లో హాజరు సంఖ్య యెప్పటికన్నా యెక్కువగా ఉంది. అందరికీ అప్పటికప్పుడే రెండు బాటిల్సు దాకా ఖాళీ అయ్యాయి. అంతా కుర్చీలాక్కొని ముందుకూర్చొన్నారు.

'సోదర మహాశయులారా,

యీనాడిలా మిమ్మల్నందర్నీ నా ముందు కూర్చోమని కోరడానికి ఓ ప్రబల కారణముంది. యీరోజింతమంది పటువుగల పెద్ద మనుష్యులం, విద్యాధికులం, ఉన్నతోద్యోగులం, సమాజంలో ఓ స్థాయి, పరపతి, హోదా గలవాళ్ళం, పిడికెడు మెతుకులు, కొద్దిక్షణాల కునుకు కరువై యిలా దట్టపడి రచ్చకెక్కి గూడుపోయిన పక్షుల్లా--'

'రైలు తప్పిన ప్రయాణీకుల్లా' మధ్యలో చెప్పాడు జాన్.

'రైలు తప్పిన ప్రయాణీకుల్లా యేం చెయ్యాలో తోచని యెటూ పోలేకని పరిస్థితిల్లో తల్లడిల్లుతున్నామంటే, కొట్టుకుంటున్నామంటే యీ దౌర్భాగ్యానికి, అవమానకర పరిస్థితికి కారకులెవరు? యీ ప్రశ్న కొరకంచులా మనందరి ముందు నిలబడింది. నాలాగే మీరందరూ ఆవేదన చెందుతున్నారని, మీ మనసులూ కుతకుతలాడుతున్నాయనీ నాకు తెలుసు. కాబట్టి, నేను కోరేదేమంటే మీరంతా యీ విషయమై విపులంగా చర్చించి, అందరికీ సమ్మతమైన నిర్ణయాలు చెయ్యాలి తర్వాత జరగాల్సిందంతా మీకే వదులుతున్నాను.' రామశాస్త్రి అధ్యక్షాసనం అధిష్ఠించి ప్రారంభోపన్యాసం కావించాడు.

'ముందు ప్రార్థన ఉండాలి!' కృష్ణమూర్తి సలహా.

అంతా లేచి నిలబడ్డారు.

'లేరా, మగవాడా! నీ స్వాతంత్ర్యం గంగలో కలిసిపోదే విషమ ఘడియ లొచ్చాయి! నడుం కట్టి, ముందంజ వెయ్యి! నీ శత్రువుల్ని మట్టుబెట్టు. ఆడొచ్చె రాకాసుల్నీ రాబందుల్నీ యెగరతన్ను!...' అంటూ ఆశువుగా ఓ ప్రార్థన గేయం లఘుజెప్పాడు రంగారావు...

'అధ్యక్ష, సోదరులారా!

నాకు మొదట్నుంచీ మెత్తటివాళ్ళన్నీ,

సౌమ్యుణ్ణనీ, ఓర్మిగలవాణ్ణనీ, మా యింట్లోనే కాకుండా, చుట్టుపట్ల అంతటా గూడా మంచిపేరు. అలాంటి నన్నే రెచ్చగొట్టి, విసుగెత్తించి, యిలా బయట చెప్పుకొనేట్టు చేసిన సంఘటనలు జరుగుతున్నాయంటే, అతి శోచనీయమైన, హృదయ విదారకమైన సంగతని చెప్పడానికి చింతిస్తున్నాను. మాయింట్లో రోజూ జరిగే చిన్న చిన్న విషయాల్లాంటివే మీ అందరి యిళ్లల్లోనూ జరుగుతూంటాయనే ఉద్దేశ్యంతో కొన్నిట్ని యిప్పుడు వుటంకించ దల్చుకున్నాను. వీటినిబట్టి పరిస్థితి యెంత విషమించిందో అర్థం కాగలదు.

మా కుటుంబంలో అందరికీ సంగీతమంటే మహా యిష్టం. మా నాన్నగారు, ధ్రుపదా, తుమ్రీ, ఖయాల్‌లాంటివంటే చెవి కోసుకునేవారు. ఆ రికార్డులన్నీ యేర్చి ఆల్బంలో పొందికగా కూర్చి ఉంచారు. నాకూ సంగీతంలో కాస్తో కూస్తో ప్రవేశమూ అభిరుచీ ఉన్నాయి. బడేగులాం అలీఖాన్ తుమ్రీలంటే నాకెంతో యిష్టం. అలా గంటలకొద్దీ విన్నదే మళ్లీ మళ్లీ వింటూంటే పరవశించిన మనసు యెక్కడో యీ లోకానికి, పరిసరాలకి చాలా యెత్తున తేలిపోయేది. అలాంటి నా రికార్డులన్నీ ఓరోజు నాతో చెప్పకుండా, ప్లేట్లు సాసర్ల క్రింద మార్చిచేశారు, మా యింట్లో. అంతేగాదు. నా గది గోడలనిండా వేలాడదీసిన నా ఫోటోలు, పాలుతాగేప్పటివి, పాకుతున్నప్పటివి, అప్పుడప్పుడే నడుస్తున్నప్పటివి ఆటలపోటీల్లో గెల్చినప్పటివి, యేవో తను రాగానే ఊడబీకి ఒక్క పెళ్లి ఫోటో తగిలించి ఊరుకున్నారు! మిగతా అంతా ఆనవాలైనా లేకుండా డిస్టెంపరు కూడా కొట్టేశారు. యివన్నీ చాలా చిన్న చిన్న విషయాల్లాగ కనబడవచ్చు. కాని యిలాంటివి రోజూ జరుగుతూంటే ఆఫీసుల్లో శ్రమదానంచేసి యిళ్లకొచ్చిన జీవుల్ని యెంత క్రుంగదీస్తుందో యోచించండి. అందుచేత యీ సమావేశం చాలా ముఖ్యమైందని, యిక్కడ మనం యిక ముందేం చెయ్యాలో ఆలోచించి నిర్ణయించాలని, యీ మహాసభకి విన్నవించుకుంటున్నాను.'

అష్రఫ్ ఉపన్యాసమయ్యాక, రంగారావు వేదిక యెక్కాడు, కరతాళ ధ్వనులమధ్య.

'అధ్యక్ష, సోదర మణులారా!

యీ నాటి మన యీ దౌర్భాగ్య పరిస్థితి ఒకవిధంగా చూస్తే మనం కల్పించుకున్నదే. ఆడది అన్నది కలం పట్టగానే, ఓహోహో' అని ఊరేగించాం. ఏ పరీక్షో పాసయితే అదో ఘనకార్యమన్నట్టు ఆకాశాని కెత్తాం. ఏదన్నా ఉన్నత పదవిలో ఉంటే 'ఆహాహా!' అని చుట్టూచేరి భజనచేశాం. రకరకాలుగా వాళ్లని నెత్తికెక్కించుకున్నాం.

అంతెందుకు? అసలు యీ ఉపన్యాసాలు యెవడు మొదలెట్టినా 'సోదర సోదరీ మణులారా!' అంటాడుగాని 'సోదరీ సోదర మణులారా!' అని ఛస్తే అనడు. అక్కడికి ఆ మణులన్నీ వాళ్లే అయినట్టు, వీళ్లుగానట్టు! పైగా ఆడదికనబడగానే సీట్లోంచిలేచి కూర్చోబెడతాడు. గుమ్మం దగ్గిర అడ్డు తొలగి ముందు యెక్కనిస్తాడు, ముందు దిగనిస్తాడు. కాలేజీల్లో వాళ్లకి సీట్లు రిజర్వ్‌డ్. అసలు కాలేజీలే రిజర్వ్‌డ్. ఉద్యోగాలు రిజర్వ్‌డ్. రైలు పెట్టెలు రిజర్వ్‌డ్. వెయిటింగు రూంలు రిజర్వ్‌డ్. మంత్రి పదవులు రిజర్వ్‌డ్. సినిమా హాల్లో సీట్లు రిజర్వ్‌డ్; కొన్నిచోట్ల గేట్లుకూడా రిజర్వ్‌డ్. సైకిళ్లవాళ్లకి ప్రత్యేకం. గొడుగులు ప్రత్యేకం. పత్రికల్లో వాళ్లకి పేజిలు ప్రత్యేకం!

యింతజేసి కూడా, వాళ్లు మనపై సవారి చేస్తుంటే, పసిపిల్లలు గంతులు వేసినప్పుడు చూసి మురిసినట్టు తన్మయించాము. శెభాష్ అన్నాం. పద్మశ్రీలు పంచిపెట్టాం.

పూలదండలు వేశాం. బాండ్ మేళాం పెట్టి ఊరేగించాం వాళ్లగొప్ప అంతా మన గొప్పే అని, మనదేశంలో స్త్రీలింత గొప్ప దశలో ఉన్నారంటే మగాడితో సమానంగా ఓటువేస్తున్నారంటే యిది మానాగరికతకి సభ్యసంస్కృతులకి, తెలకపిండికి నిదర్శనమని తాషా మర్ఫా వీలయినచోట్లల్లా వాయించాం. అయితే జరిగిందేమిటి?

'సత్యభామ మాది, మొల్ల మాది, ఝాన్సీ లక్ష్మీబాయి మాది, మేరీ క్యూరీ మాది, పెర్ల్‌స్‌బక్ మాది యింత గొప్ప వాళ్లమైన మమ్మల్ని యీ నాటి మగాడు ఆవకాయ జాడీకి, దేవుడిపెట్టెకి అంకితం చేసి కూర్చోబెట్టాడు, మొర్రోమని వాళ్లు మెళ్లో డోలు కట్టుకొని అదేపనిగా మోయిస్తున్నారు. దానికి జవాబుగా, 'శ్రీకృష్ణుడు మా వాడు, శ్రీనాథుడు మా వాడు, శివాజీ మావాడు, ఆపెన్ హీమర్ మావాడు, టాగోర్ మావాడు' అన్న మగవాడు ఒక్కడులేడు. అక్కడేఉంది తేడా.

అందుకే యీ తంటా మనం తెచ్చుకున్నదే అంటాను. మనం తెచ్చుకున్నదే గాబట్టి, దీన్ని మనం పరిష్కరించ గలగాలి, నిజంగా, మనలాంటి వాళ్లకిదొక సమస్య కానే కాదు.

సోదరులారా! మీరు చూసి బయపడుతున్నది ఉత్త కాగితం పులి. తోక మెలిపెడ్తే మూడు పల్టీలు కొట్టి మూలబడుతుంది. కాబట్టి మీ రంతగా పట్టించుకోవాల్సిన అవసరం యేం లేదు. అయితే యీ తోక మెలిపెట్టే దెలాగ అని మన మిప్పుడు ఆలోచిద్దాం. బొమ్మ బొమ్మలాగే చూడ్డానికి తమాషాగా ఉండాలి. కాని యిలా అసలైందానిలాగ రంగులు పూసుకో గూడదు. దాని హద్దులు తెలుసుకొని వాటికే పరిమితమయ్యేలా చెయ్యాలి. యింతటితో విరమిస్తాను.' మళ్లీ సభలో కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

మూడోవాడుగా నర్సింహారావు, నాల్గోవాడుగా షౌకత్, ఆ తర్వాత వెంకట్రావు, సుబ్బారావు, సుందర్రావు, సిద్దారెడ్డి అంతా అయ్యాక రాజు మొదలుపెట్టాడు—

'అధ్యక్ష మహాశయా, సోదరులారా!

యీ నాడు మనం యెదుర్కొంటున్న సమస్య యిలా యేదో ఆషా మాషీగా, బీర్ త్రాగుతూ బ్రిడ్జి టేబిల్స్‌మీద చర్చించాల్సింది గాదు. యిది యావద్భారతాన్నీ యెదుర్కొంటున్న సమస్య. స్త్రీలు సౌందర్య స్వరూపులు. కళాఖండాలు అని ఒకనాడు పనిలేని మన పెద్దవాళ్లు పసలైన బూర్జువా ధోరణిలో పుస్తకాలు, కావ్యాలు, శిల్పాలు, చిత్రాలు వగైరాల్లో అతిగా పొగిడేయడం వల్లా, సుస్మితులు, సరళ స్వభావులు, శాంతమూర్తులు, భూదేవి ముద్దుబిడ్డలు, సీత సావిత్రి అనసూయలాంటి పెట్టుబడిదారీ దేవతమ్మల వారసులు, గాడిద గుడ్డు అని కితాబు లియ్యడంవల్లా, సరాసరి నెత్తికెక్కనియ్యడం వల్లా, యీ నాడు యీ అనర్థం యేర్పడింది.

సౌందర్య స్వరూపు లన్నవాళ్లు సౌందర్యా

రాధకుల్లై పుస్తకాలు వ్రాసి, కళా ఖండా లయిన వాళ్ళు కళాసృష్టిచేసి, కార్మికులు ఫాక్టరీలు పెట్టినట్టు కంచే చేను మేసి నట్టు సామ్రాజ్యవిస్తరణ వాద ధోరణి నను సరించి మన ప్రాథమిక హక్కులకి భంగం చేయబూనడం జరిగిందంటే యిది మనంద రికీ సిగ్గుచేటు. మన మనుగడకే ఒక సవాలు. పొగరుబట్టిన ఆబోతులా రంకెలు వేసే యీ సవాలుని యెదిర్చి నిలబడి కొమ్ములు మెలితిప్పుతామా లేక ఆడవాళ్ళ వదిలేసిన గాజులు తగిలించుకొని పారిపో తామా అన్నదే మన ముందున్న ప్రశ్న (హియర్, హియర్. సభలో కలకలం.)

మనలో యెంతమందికి దమ్ములున్నాయి, రాత్రి తొమ్మిది దాటాక యింకా యిక్కడే ఉండి రవిగ్మా అడ్డానికి? ఉన్నవాడు, అలా చేసినవాడు, యింట్లో ఫర్నిచర్, క్రాకరీ, కట్లరీ, లైబ్రరీ అన్నీ భరతనాట్యం, కథా కళి, నిలయవిద్వాంసుల వాద్యసమ్మేళనం లాంటి వెన్నో ఉమ్మడిగా కలిసి చేసెయ్యవా? పెళ్ళికాకముందు క్లబ్ బోయ్ గోలపెట్టినా వినక తాళం చెవులు పుచ్చుకొని వాణ్ణి పంపించేసి, రాత్రి మూడింటిదాకా పేకాడిన మనం, యీ రోజు అతి కష్టంమీద యెనిమిది దాటినా ఉంటున్నామంటే, యీ ఆంక్షలు యెవరు విధించారు? దేశాన్నుంచి పోడానికే పాస్‌పోర్టు నిరాకరించడం ప్రాథమిక హక్కులకి భంగమని సుప్రీంకోర్టు తీర్పిస్తే, యింట్లోంచి మన రాకపోకలమీద ఆంక్షలు విధించడానికి యెవరిచ్చారు హక్కు యీ ఆడవాళ్ళకి? ఏమిటీ నిరంకు శత్వం?

అంతేగాదు, క్రొత్త సినిమా వస్తే మొదటిరోజే డ్రెస్ సర్కిల్లో రిజర్వు చేయించాలి అబిడ్స్‌లో, కింగ్స్‌వేలో తాజా ఫాషన్లు అన్నీ చూసి సరిగ్గా ఆ మాదిరివే కొని తేవాలి సాయంకాలం పేపరు చదవడం మానేసి వీళ్ళ అడ్డమైనగాసిప్పు వినాలి సెలవులొస్తే క్లబ్ మాట మర్చిపోయి, కనీసం యే గండిపేటకో పిక్నిక్ వెయ్యాలి. యేమిటీ దౌర్జన్యం? యీ నియంతృత్వం యెన్నాళ్ళిలా కొనసాగడం? మగాడు మగాడిగా నిలబడి, తన ప్రాథమిక హక్కుల కోసం పోరాడి సాధించేదెప్పుడు?

సోదరులారా, నిరాశపడకండి పీడితజాతులు యెంతకాలమో పీడితంగా ఉండిపోవు. అదుగో, గంటలు వినబడుతున్నాయి రథ చక్రాలొస్తున్నాయి. తూరుపుదిశ యెర్ర బారుతోంది. అణాగద్రొక్కబడ్డ శక్తులన్నీ కూడగట్టుకొని విజృంభించి, యీ నిరం కుశత్వానికి, మంగళం మహత్ శ్రీశ్రీ చెప్పే శుభఘడియ లొస్తున్నాయి యీ అరాచకం, యీ శుష్కనినాదాలు, యీ అభి వృద్ధి నిరోధక ఉద్యమాలు, యీ తిరోగామి సంఘాలు—యింకానా? యికపై సాగవు! (వహవ్వా, వహవ్వా అంటూ పెద్దపెట్టున చప్పట్లు.)

అందుకు యీ రోజునుంచే నడుంకట్టి ముందుకు సాగుదాం. యిదొక మహోద్య మంగా, పురోగామిశక్తిగా, సాంస్కృతిక విప్లవంగా రూపొందించి ముందుకిసాగుదాం. అడ్డొచ్చిన వెంగళప్ప లెవరన్నా ఉంటె నిశ్శేషంగా నిర్మూలించిందాకా విశ్రమించ బోం!

విప్లవం వర్థిల్లాలి! బల్ల గట్టిగా గుద్ది రాజు దిగాడు.

కొద్దిసేపు సభికులంతా దిగ్భ్రమలో అదే వరసన చప్పట్లు చరుస్తూ ఉండి పోయారు.

'విప్లవం వర్థిల్లాలి!' అంతా గట్టిగా అన్నారు.

'ఇంక్విలాబ్ జిందాబాద్!' అన్నారు మళ్ళా.

'కల్చరల్ రివొల్యూషన్—హిప్—హిప్ హుర్రే!' అని గూడా అరిచారు.

ఆ రభసంతా అణిగాక, యీ సాంస్కృతిక విప్లవం నడిపేదెలాగు? వెయ్యిపూవులు పూశాయన్న ధోరణిలోనా? యింకోలాగా? దీన్ని యెలా తీర్చిదిద్దాలి? లక్ష ప్రశ్నలు లేచాయి

'మీరు కాలేజిలో ఉన్నప్పుడు కథలు, గేయాలు వ్రాసేవారుగా! అన్ని వార, మాస పత్రికల్లోనూ ప్రచార కథలు, ప్రచార నవలలు, ప్రచార గేయాలు వ్రాసేసెయ్యండి!' అన్నాడు సుబ్బారావు, వెంకట్రావు తోటి.

'నే నేదో గిలికినమాట వాస్తవమేగాని, అవి యింతవరకూ యే వార మాసపత్రికలకీ వెళ్ళలేదు! పైగా వెళ్ళినవేవో వారంలోపలే అమ్మేసిన అవుడూ డల్లాగా పరుగెత్తు కొచ్చేశాయి!'

'ఆమాటకొస్తే, అటువైపు మత్తకోకిల గారున్నారు; ఆవిడ నిమిషానికోగేయం, గంట కోకథ, రోజుకో నవల చొప్పున వ్రాసేసి, తెలుగుదేశంలో ఉన్న వార, మాసపత్రిక లన్నిట్లోనూ కురిపించేస్తుంటుంది!'

'అది చాలాప్రమాదం. బెడిసికొట్టగలదు. కాబట్టి ఓ మాంచి సాంస్కృతిక కార్య క్రమం యేర్పాటుచేసి, సంగీత కచేరీలు నాటకాలద్వారా మన ప్రచారం సాగిద్దాం.'

'అలా చూసినా ప్రసూనాంబ, రాజ రాజేశ్వరి, మందారమాలలాంటివాళ్ళు అన్ని ఊర్ల వేదికలమీద, రేడియోల్లోనూ, అన్ని రాగాల్లోనూ మీ మాట లెవరికీ విన బడకుండా పాడేయగలరు. యిహ ఆడవాళ్ళు లేని నాటకాలు చూసే మగవాడు యిక మీదట పుట్టాలి!'

'మందారమాలగారు గాన కోకిలయితే, జాన్ సుందర్రావుగారు తబల మార్తాండు డండీ! కాబట్టి సంగీత కచేరీ జరగా ల్సిందే!'

'సుందర్రావుగారు తబలమీద విప్లవ ప్రచారం మొదలెడితే యెదురుగ్గా చాప పర్చుకొని మానిందాకా నిరాహారదీక్ష సాగి స్తారు ఊర్లోవాళ్ళు!'

'యింకెలాగ?'

అంతా తీవ్రంగా ఆలోచించారు.


'ఫెరావ్' అన్నాడు రామ్మూర్తి గట్టిగా.

'ఆయ నెవరు?' అని అటూ యిటూ చూశాడు రామశాస్త్రి.

'ఫెరావ్ అంటే యే రావూ గాదండి. అదో కొత్త ఉద్యమం.'

'అంటే యేం చెయ్యాలో చెప్పండి, యిలా వొచ్చి.'

(ఇంకా ఉంది)




(గత సంచిక తరువాయి)

రామూర్తి వేదిక యెక్కాడు.

'యీ ఆడాళ్ళ ముఠా సమావేశాల్ని ఆపుజేయడం మన తక్షణ లక్ష్యం. కాబట్టి వాళ్ళు సమావేశాలు పెట్టుకున్నవేళల్లో, యింట్లోనేఉండి వాళ్ళు బయటికిరాకుండా కాపు్కపడాలి. అప్పుడింక యేగోలా ఉండదు!'

ఐడియా చాలాబాగుందని అంతా అంగీకరించారు. అయితే, వాళ్ళ మళ్ళీ సమావేశమెప్పుడో, యెన్నాళ్ళకో! అసలది బహిరంగ సమావేశమో, అంతరంగిక సమావేశమో సాధారణ సభో, కార్యవర్గ సమావేశమో తెలిసేదెలా?

'అసలు, యివాళ్టి సమావేశానికి మనలో ఒకరు ప్రతినిధిగానో, గూఢచారిగానో అక్కడుండాల్సింది!'

'వెంకట్రావుగార్ని ఉండమని శ్రీమతి ఉషారాణి పట్టుబడ్తే కాదని వచ్చేశారు!' అన్నాడు సుబ్బారావు. వెంకట్రావు అందరి వంకా గర్వంగా చూశాడు.

'మిమ్మల్ని ఉండమంటే మీరు వచ్చేశారా?' రాజశేఖరావు గట్టిగా నవ్వసాగాడు.

'యెందుకు నవ్వుతారు?'

'యేమనుకోకండి, శ్రీమతి ఉషారాణీ నేను ఆరేళ్ళు కలిసి చదువుకున్నాం. అవిడ సాటి వాళ్ళతో చదరంగం ఆడుకుంటాగని పేరు! మీరక్కడుండడం యిష్టంలేకే, నిజం చెప్తే మీరక్కడే ఉంటారన్న అనుమానంతో, ఉండమనుంటారు, వెళ్తారని!'

అంతా గొల్లుమన్నారు. వెంకట్రావూ నిజమే గాబోలనుకున్నాడు.

'వెంకట్రావుగారూ! యిప్పుడింకా మూడుగలేదు. తిన్నగా యింటికి వెళ్ళండి. సినిమా చూసివచ్చినట్లు నటించండి. యింట్లోనే ఉండి మనక్కావల్సిన విషయాలన్నీ సేకరించండి!' అంతా బతిమలాడి వెంకట్రావుని యింటికి పంపించారు.

అసలు నిజంగా సినిమా చూసి వచ్చి వస్తే బద్ధకంగా ఉంది వెంకట్రావుకి. యింటికివెళ్ళి విశ్రమించాలి. బయల్దేరాడు.

వెంకట్రావుని చూడగానే రాణి ఆశ్చర్యపోయింది. కాని వెంటనే ఆశ్చర్యాన్ని నవ్వుతో కప్పేసి, 'యేం, ఉన్నట్టుండి నా మీద యింత దయగల్గింది?' అంది.

'యేదో పాపం అడిగావని, వచ్చిందాకా మనసూరుకోలేదు!' అంటూనే లోపలికి నడిచాడు.

డ్రాయింగ్ రూం, లివింగు రూం మధ్య పార్టిషన్ తీసేసి కార్పెట్ పొడవంతా పరిచేసింది. గోడల్నున్న ఫొటోలు, దృశ్యాలు, శిల్పాలు అన్నీ తీసేసి ఆనవాలు లేకుండా తుడిచేసింది. గుమ్మాలకీ, కిటికీలకీ కొత్త తెరలు గట్టింది. ఓమూల రేడియోగ్రాం మీద ఫ్లవర్‌వాజ్, ఒక చిన్న టీపాయ్ తప్పించి యింకేం లేవు.

'అక్కడ మా తాతగారిదీ, మామ్మదీ ఫొటో తీసెయ్యడానికి నీ కెవడిచ్చాడు హక్కు?' మండిపడ్డాడు.

'ఒక్క పూట ఆ ఫోటో అక్కడ లేక పోతే మీ పితామహ, మాతామహ భక్తికి భంగం రాదులెండి!' అంత హెచ్చు స్వరం లోనూ జవాబిచ్చింది.

'నాన్సెన్స్!'

'అదుగో నాన్సెన్స్ మళ్ళీ మొదలు!'

'యిదుగో, అమ్మాయి, మగాడు మొగుడు అన్న గౌరవమన్నా లేకుండా అలా మాటకి మాట అప్పజెప్పేస్తావా? యీ వాచాలత్వం యింకానా? యికపై సాగదు!'

'మీరు బుజాలు తడుముకోడం బాగుంది! మీ రన్నది నాన్సెన్సలేదు, నే నన్నదల్లా నాన్సెన్సని మీరు కొట్టిపారేయడం మొదలైందన్నాను, అంతే!'

'అదే, నీ ద్వంద్వార్థాలు, వ్యంగ్యార్థాలు, అన్నీ ఒక్కటొక్కటే అర్థమవౌతున్నాయి. వీటన్నిటికి ఫుల్‌స్టాప్ పెట్టించేసే శుభ ఘడియ లొస్తున్నాయి! తూర్పుదిశ య్రెర బారుతోంది! రథచక్రాలొస్తున్నాయి. జాగ్రత్త!'

'ఒస్తున్నాయా? ఒస్తుంటే అలా వీధి గదిలో గెస్టు రూంలో కూర్చొని రిసీవ్ చేసుకోండి!' పరధ్యానంగా అంటున్నట్టు టీపాయ్‌మీద గుడ్డ సవరిస్తూ అంది.

వెంకట్రావు పట్టించుకోనట్టు గదిలోకి వెళ్ళి నిద్రపోబోయాడు. ఓ కునుకు పట్టిందో లేదో —

యిల్లు కాస్తా తిర్నాళ్ళయింది.

మూడు గంటల్నుంచి కార్లు, టాక్సీలు, ఆటోరిక్షాలు, యిరుకు రిక్షాలు లాంటి వాహనాలమీదా, కాలినడకని ఆ చుట్టుపట్ల యావన్మంది స్త్రీజనం యింట్లోకి దిగబడి పోతుంటే వెంకట్రావు బేజారైపోయాడు. సోడాబుడ్లు, మిఠాయికొట్లు, ఛాట్ షాప్స్ తీసేస్తే ఓ పెద్ద సైజు సంతకీ, యీ సమావేశానికి తేడా యేంలేదు.

ఉదయాన్నే రాణి జారీచేసిన వార్నింగు ఆర్డర్‌కి అర్థం యీ కుంభమేలా అనుకో లేకపోయాడు వెంకట్రావు.

నిజం పిడుగులాగ మీదపడగానే యింక వెంకట్రావుకేం చెయ్యాలో తోచిందికాదు. బయటికి పోదాం అనుకున్నాడుగాని పాన్ షెట్‌డాంకి బ్రీచ్ పడ్డట్టు గేటు తెరుచుకు వచ్చిపడ్తున్న వనితావాహినికి యెదురీదడం యెలాగ? పైగా లోపలికివెళ్ళి కాస్త మొగ మయినా కడగ వీల్లేకుండా దిగ్బంధం అయిపోయింది. బట్టల అల్మైరా యేమూలకి వెళ్ళేసిందో, యెక్కడ సర్దిందో! యిక ఆ గందరగోళంలో బట్టలకోసం వెతకడ మంటే యే మహాసముద్రంలోనో కాకి రెట్ట కోసం వెతికినట్టు!

వెంకట్రావు దిగాలుపడి కుర్చీలో కూల బడ్డాడు. హాలునిండా యేమిటో గోలగా ఉంది, పది రైళ్ళు ఒక్కసారి ఆగినట్టు, పది సినిమాలు ఒక్కసారి వదిలినట్టు!

సీత, రమ, ఉమ, రాధ, వాణి, లక్ష్మి, సుశీల, సుమతి, కౌముది, రమణ, విజయ, నిర్మల, లలిత, జానకి, జమున, సావిత్రి, జ్ఞానాంబ, దుర్గాంబ, ప్రసూనాంబ, శేషు బాయి, వెంకమాంబ, దుర్గాబాయి, కృష్ణా బాయి, కామేశ్వరి, రాజేశ్వరి, హైమవతి, సరస్వతి, గోగులమ్మ, వరదమ్మ, సల్మా, రజియా, రెహనా, గ్లోరీ, రోజ్, విల్మా, మేరీ, పరమేశ్వరి, రాజరాజేశ్వరి, మందార మాల, పూర్ణకనక కుంభతిలక, వేంకట సీతారామ కృష్ణాంజనేయ వరదసుబ్రహ్మణ్య ముకుందలక్ష్మి, వగైరా పేర్లుగల వాళ్ళంతా హాలునిండా పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో గ్రూపుల్లోలాగ యెవరికివారే విడివిడిగా తలో మూలా అక్షరాలు రానివాడు పలకనిండా సున్నాలు చుట్టినట్టు కూలబడ్డారు.

'మీ వారు మళ్ళా క్రొత్త కారు కొన్నార్టగా!'

'మీ యింట్లో యివాళ కూరేం వండారు?'

'ఐ నెవర్ సీ డర్టీ తెలుగూ పిక్చర్స్!'

'మేం వచ్చే సమ్మర్లో కొడై వెళ్దామను కుంటున్నాం'

రేపు మధ్యాహ్నం ఒంటిగంటకి రేడియో పాకిస్తాన్‌లో ఫర్మాయిష్, మెహదీహసన్ చదువుతాట్ట!'

'శాండ్ * పైపర్' చూశారా మీరు!'

'సెండ్‌మీ నో ఫ్లవర్స్' చాలా బాగుంటుంది!'

'అసలు యిజ్రాయిల్ వాళ్ళదేం తప్పు లేదుట, అంతా అరబ్బులదే అని చెప్పారు, మావారు!'

'మెట్రిక్యులేషన్ పాసయిందో లేదో దాని కెంత తల బిరుసు! ఆ బర్మా ముడులు, ఆ ఒళ్ళంతా కనబడే బట్టలు, సింగు సింగు మంటూ నడక!...'

'ఆడవాళ్ళంతా కలిసి సినిమా తీస్తున్నార్ట!'

'నిన్న మీరు అలా ఒంటరిగా యెక్కడికో పోతున్నారు? నేను డబుల్ డెక్కర్ మీద మావారితో వెళ్తూ చూశాన్లెండి!'

'కల్పతరు అని చెప్పుకోడానికేగాని అక్కడ అడాచేసిన డబ్బులకి. రెండురెట్లు రిక్షాలకి, బస్సులకి తగలడి పోతున్నాయి!'

'మావారు మిన్నియాపొలిస్ నుంచి ఆదివారంనాడు దిగుతారు; వారిని రిసీవ్ చేసుకోడానికి డండం వెళ్ళాలి!'

'వెంకట్రావమ్మ యెక్కడికీరాదు; అక్కడికి ఆవిడ మొగుడొక్కడే పెద్ద ఉద్యోగస్థుడన్నట్టు యెక్కడ లేని టెక్కు!'

... ... ... ...

యెవరు యెవరో మాట్లాడుతున్నారో, యెవరు వినిపించుకుంటున్నారో తెలియకుండా యీ మాటలన్నీ పెద్ద తీర్థంలో టేప్‌రికార్డ్ చేసిన శబ్దాల్లా వినవస్తున్నాయి. మధ్యలో పిల్లల కేకలు, అరుపులు, ఏడుపులు, పరుగులు, మందలింపులు!

'సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం..'

'అన్నట్టు అడగడం మర్చిపోయా, యింకా కాస్సేపుంటే, అసలే మర్చిపోతానేమో, మీ అమ్మాయికేదో సంబంధం కుదిరిందన్నారు, ఏమయిందేమిటి?'

'మా తమ్ముణ్ణి టెక్‌సెల్‌లో వాళ్ళు ఆర్నెళ్లపాటు తిరగడానికి అమెరికా పంపిస్తున్నారు;'

'గేదెవెన్నెలా, తోలుకోవాలో, అక్కడెలా కాస్తారో చూసిరావడానికట గదూ!'

'అన్నట్టు, యెవరి దగ్గిరా అనకండి సుమా! సుబ్బరామమ్మ కొడుకు ఢిల్లీలో యెవత్తెనో ఉంచుకున్నాట్ట! యెన్ని సంబంధాలు వచ్చినా తిరగ్గొట్టేస్తున్నాట్ట అందుకే!'

'సోదరీమణులారా,

ఒక్కక్షణం నిశ్శబ్దంగా ఉండమని మనవి! యిప్పుడు మన అధ్యక్షురాలు ప్రసంగిస్తారు...'

'సోదరీమణులారా,

నాకసలిలాంటి తతంగాలన్నీ క్రొత్త...'

'శఠగోపంగారు వ్రాసిన కథ పడింది చూశావా! చాలా బాగుంది. ఆయన కథ లంటే నాకెంతో యిష్టం.'

'ఆయన రాసేవన్నీ ఉత్త కాపీలుట! యింగ్లీషువాళ్ళకో, యిటలీవాళ్ళకో ?

అందుకే ఆయనవెప్పుడూ చదువను నేను !'

'మీకీ కొత్త 'వేవ్' యెప్పుడు పెట్టించుకున్నారు? యెక్కడ?'

'మీకు చింతలపూడి ట్రాన్స్ఫరవుతుందంటున్నారు! నిజమేనా?'

'మొన్న రేడియోలో నాటకం వచ్చింది, విన్నారా? యెప్పుడోగాని అట్లాంటివి రావు!'

'పూర్ణకుంభ తిలక పేరుతో పడే కధలేవీ ఆవిడ వ్రాసినవిగావట! యెవడో స్నేహితుట్ట! అతగాడు వ్రాస్తే యీవిడ పేరెట్టి వేయించుకుంటుందిట.'

'ఈనాడు స్త్రీలముందు యెన్నో సమస్యలున్నాయి. ఇదివరకులాగ పురుషుడికి నీడలా వ్యక్తిత్వంలేకుండా, స్వాభిప్రాయాలు, స్వాభిమానం లేకుండా సంఘానికి, సమాజానికి జడిసి, స్వార్థపరులు నీతి నియమాల పేరిట, పుక్కిట పురాణాల పేరిట చుట్టూ అల్లిన పాతగూడుకే అంకితమై అన్నిటికీ ఊలూపే డూడూ బసవన్నకాదు, యీనాడు స్త్రీ. ఈ సత్యాన్ని పురుషలోకం యెంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. గుర్తించని నాడు, మిన్నువిరిగి మీదపడితే 'అప్పుడే మేల్కొంటారువారు. అంతవరకు మనం...'

'యీవిడ కెవరోగాని మా బాగా వ్రాసిచ్చారమ్మోయ్, ఉపన్యాసం!'

'ఊరుకోరా. దిక్కుమాలిన వెధవా! యిలా యేడ్చేవాడివి మీనాన్న దగ్గిరే దిగడలేక పోయావా?'

'కీ' మంటూ యెవరో చంటిపిల్ల యేడుపు.

అమ్మవారి సంబరాన్ని మించిపోయింది హాలు. వీళ్ళ జాతర తగ్గించి అసలు తీర్మానం యెప్పుడు పాస్ చేస్తారో, యెప్పుడు తిరిగి సమావేశం నిర్ణయిస్తారో వెంకట్రావుకేం అంతుబట్టలేదు.

'యిదుగో, కాస్త యీ పాపని పట్టుకోండి: వాళ్ళమ్మ యేం మాట్లాడకుండా ఉత్తినే యేడుస్తోంది. కాస్త అలా దూరంగా తీసుకెళ్ళి ఆడించండి.'

'అడ్డమైన ఊర్లోవాళ్ళ, అందులోనూ పనిలేనివాళ్ళ పిల్లల్ని యెత్తుకు ఆడించడానికి, వాళ్ళని చూసి నవ్వు పులుముకోడానికి నేనేం నెహ్రూల్ నెహ్రూ వారసుణ్ణనుకున్నావా?'

కాని ఉషారాణి వెంకట్రావు మాటలకి ముందే మాయమైంది.

పిల్లకేసి గుడ్లురిమేట్టు చూశాడు. బొద్దుగా, చింపిరి జుట్టుతో అడ్వర్టయిజ్‌మెంట్ పాపాయిలా వుంది. వెంకట్రావుని చూడగానే పాపకి నవ్వొచ్చింది. 'నాన్న!' అంది.

వెంకట్రావు ఉలిక్కిపడ్డాడు. మళ్ళా 'నాన్న!' అంది గట్టిగా, కీచుగా సందేహం లేదన్నట్టు. చేతులు చాచింది. అనుకోకుండానే వెంకట్రావూ చేతులు చాచాడు. చంకనెక్కింది. వెంకట్రావు బుగ్గని మూతి అంటించింది ముద్దెట్టుకుంటున్నట్టు. ముందుకి వంగింది. అనుకోకుండానే రెండో బుగ్గ అందిచ్చాడు వెంకట్రావు తల త్రిప్పి. అక్కడా యింకోటి అంటించింది. నుదుటికి నుదురు ఆన్చి, కళ్ళలోకి చూసింది. చెంపల్ని బుల్లి బుల్లి అరచేతుల్తో రాపి గడ్డాన్ని తడిమింది. యింతలో...బనీన్లోంచి చల్లగా తగిలింది. తడిమి చూసుకున్నాడు వెంకట్రావు! పైజమా మీంచి తడుపు కుంటూ ధారలా క్రిందికి కారుతోంది.

వెంకట్రావుకి దిగ్భ్రమ కలిగింది. వొళ్ళు మండింది. పాపని క్రిందకూలేసి బుగ్గలు మెలేశాడు. కెవ్వుమంది. మళ్ళీ రాగం మొదలు. పైజమావిప్పి టర్కీటవల్లోకి మారాడు వెంకట్రావు.

'కాస్త ఆడించమంటే, అలా యేడిపిస్తారేమిటి? ఆమాత్రం చేతగాదూ!' అని గబగబా డైలాగు చెప్పేసి వెళ్ళిపోయింది ఉషారాణి.

'ఆర్డర్! ఆర్డర్!' అరిచాడు వెంకట్రావు.

పాప యెంతమాత్రం వినిపించుకోలేదు.

'షటప్' గదిమాడు.

తనకేం లెక్కలేదన్నట్టు చూసింది పాపాయి. రాగం అంతకంతకీ హెచ్చుతోంది గాని తగ్గుముఖం పట్టడంలేదు. వెంకట్రావు హాహా అన్నాడు, హీహీ అన్నాడు. పళ్ళు చూపెట్టాడు, నాలుక బయట పెట్టాడు, కళ్ళు పెద్దవిచేశాడు. గది చుట్టూ పరుగెత్తాడు. కోతిలాగ, పక్షిలాగ యింకా రకరకాల స్వరాలు వినిపించాడు. కప్పలాగ నటించి చూశాడు. లాభంలేదు. చివరికి యేదో సినిమా పోస్టర్లో చూసింది గుర్తుకొచ్చి గుర్రమయ్యాడు. పాప నీపెక్కింది. కళ్ళెం క్రింద వెంకట్రావు జుట్టు నుపయోగించుకొని గదంతా స్వారీ చేసింది.

యీలోపల యెప్పుడు సమావేశం ముగిసిందో వెంకట్రావు గమనించలేదు. మళ్ళీ ఓపలేని సర్కసుల ఒక్కసారిగా ఒక్క చోటనే వదిలేసినంత గోల మొదలైంది. 'హమ్మయ్య' అనుకున్నాడు వెంకట్రావు.

ఇంతకీ వాళ్ళ తీర్మాన మేమిటో. మళ్ళా యెప్పుడు కలుసుకోవాల్సనుకున్నారో తెలుసుకోడానికి అవకాశమే రాలేదు.

'అంతా నీ మూలాన్నే! నా పనంతా పాడుజేసి వదిలావు!' పాపని క్రింద కూలేసి గుడ్లురిమాడు.

'పాపనవ్వింది, మా బాగా అయిందన్నట్టు. వెంకట్రావుకి ఒళ్ళుమండి ఒక్కటంటించాడు, మెల్లగా. కెవ్వుమంది మళ్ళీ.

యింతలో ఉషారాణి, రాధ వచ్చారు.

'మీకు నాలుగ్రమ యిచ్చాను. బది బొత్తిగా హద్దూపద్దూ లేకుండా అల్లరి చేస్తుంది. వాళ్ళ నాన్న దాన్నలా నెత్తికెక్కించుకొని బొత్తిగా అల్లరి, పెంకితనం మప్పేశాగు!' అనబోతున్న రాధ వెంకట్రావు ఆకారం చూసి సిగ్గుపడి, తలవంచుకొని, పాప నెత్తుకుని, 'వస్తా' అని రాణితో చెప్పి గబగబ వెళ్ళిపోయింది.

రాణి విరగబడి నవ్వసాగింది. వెంకట్రావు అమ్మవారు పూనిన వాడిలా జుట్టంతా రేగి, పాప కొరికిన, బొట్టు అన్నీ మొగంనిండా పులుముకొని, ఒంటిని టర్కీటవలు అప్ప యింకేం లేక, వెర్రికళ్ళ నిండా దుమ్ము చరుముకుపోయి చూడ ముచ్చటగా ఉన్నాడు.

ఆ రాత్రి రాణి వంక చూడలేదు, రాణితో మాట్లాడలేదు వెంకట్రావు. ఆ రాత్రి కాదు. చాలాకాలం మౌనంగానే జరిగిపోయింది;


ఉన్నట్టుండి, రామశాస్త్రి ఫోన్ చేశాడు, పదిరోజుల తర్వాత.

'వెంకట్రావుగారూ! యివాళే మన నిర్ణయం అమలు పర్చాల్సిన రోజు. యివాళే ఘెరావ్ !'

'యెవరు చెప్పారు యివాళే సమావేశమని!'

'కృష్ణ మూర్తి. అతని కింకాంటివన్నీ తెలుస్తూంటాయి.'


'సరే. అందరికీ తెలుసా, యీ విషయం?'



# హెడన్సా
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

3 నెలలు ఉచిత బహుమతి

స్త్రీలకు అందాన్నిచ్చె కాశ్మీర్ ఆర్ట్ చీరెల సరికొత్త ఆకర్షణీయ మైన నమూనాలలోను రంగులలోను బహుమతులకు తగినట్లు మావద్ద గలవు పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1డీలక్స్-చీరెరు. 11లు; 2కి రు.20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.
ARVIND AGENCIES (APW-22)
P. B 1408 Delhi-6.

వాయిదాల పద్ధతి పై ట్రాన్సిస్టర్

రు. 265/ విలువగల ప్రపంచ ఖ్యాతి పొందిన "విండ్సర్ హిటచి" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలసరి వాయిదాలపై రు. 25/- వంతున చెల్లించి పొందండి వివరములకు :
Swiss Television Co. (AP-55)
P. O. Box 1320, Delhi-6.

ఉచితము : ఉచితము!!!
తెల్ల మచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం|| నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, ఆపై నకొన్నిరోజులలో నే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును. నకిలీలుచూచి మోసపోకండి.
Bengal Ayurved Bhawan (S)
P. O. Katri Sarai, (Gaya) India


# ఘెరావ్

'అందర్తోనూ చెప్తున్నాను. మీరూ మీక్కనబడ్డ వాళ్లందర్తోనూ చెప్పండి.'

'అలాగే.'

వెంకట్రావుకి మంచి ఉత్సాహంగా ఉంది. సాయంకాలం యెప్పుడవుతుందా అని యెదురు చూశాడు. చివరికో యుగం గడిచిపోయాక సాయంకాలం వచ్చింది. యింటికి రాగానే, రోజూలా బద్ధకించకుండా, వెంటనే స్నానం అదీ కానిచ్చి, సిల్కులాల్చీ, పైజమా ధరించి డ్రాయింగు రూంలోంచి బయటి కొచ్చే గుమ్మంలో పేంకుర్చీ లాక్కొని ఆరోజు పేపరు చదవడం మొదలెట్టాడు. మిగతా తలుపులన్నీ మూసిఉన్నాయి. సరిగ్గా ఆరుగంటలకి సమావేశం.

యింక పదినిమిషాలుండగా తయారయి వచ్చింది ఉషారాణి. చేతిలో హేండ్‌బాగ్ ఉంది. చేతికి వాచిపెట్టింది. రెండుజడలు వేసింది. డ్రాన్‌చీర కట్టింది. పెళ్లయిన రెండేళ్లలోనూ అంత అందంగా చూసింది ఏరెండుసార్లో, మూడుసార్లో! అయినా ఆమెవంక చూడ్డంలేదు వెంకట్రావు. పేపరు ఆమూలనుంచి యీమూలకి అడ్డపడి చదివేస్తున్నాడు.

'యివ్వాళ క్లబ్ కెళ్లడంల్లేదేమిటి?'

'లేదు.'

'ఏం?'

'నీకు సంజాయిషీ యిచ్చుకోవాలా?'

'నాకేం సంజాయిషీ అక్కర్లేదు. ఊరికే అడిగాను. చెప్పాలని లేకపోతే మానేయండి.'

కాసేపు మాటల్లేవు.

'అదేం, అలా గుమ్మాని కడ్డంగా కూర్చున్నారు. యింత గదుండగా!'

'నాయిష్టం!'

'అదే, యివాళ క్రొత్తగా యీ యిష్టం అయిందేం అని?'

'నాకు సమాధానం చెప్పాలని లేదు!'

'యివేమిటివాళ, సమాధానాలు చెప్ప కూడదని వ్రతమేమన్నా పట్టారా?' ఉషారాణి నవ్వింది. వెంకట్రావు నవ్వకుండా పేపరు చదువుకున్నాడు.

'కాస్త అలా అడ్డు తప్పుకోండి; బయటికెళ్లి యిప్పుడేవస్తాను!'

'నువ్వెక్కడికీ వెళ్లడానికి వీల్లేదు!'

'అదేం?'

'అదంతే. నాయిష్టం!'

'యిలాంటి యిష్టాలు యెప్పట్నుంచి నేర్చుకున్నారు? యివాళ మా కార్యవర్గ సమావేశం. నేను కార్యదర్శిని. అందర్నీ పిల్చింది నేను. నేనే వెళ్లకపోతే యెలా?'

'ఫోనెత్తి యెవర్నీ రావొద్దని చెప్పెయ్యి.'

'యివాళ మేం చాలా ముఖ్యమైన విషయాలు మాట్లాడుకోవాలి!'

'నాన్సెన్స్!'

'యిదుగో యిలా నాన్సెన్సూ గీనెసెన్సూ అని నన్నంటే అన్నారుగాని మమ్మల్నందర్నీ కలిపి అనకండి! నాక్కోపం వస్తుంది.'

'వస్తే రానీ! యెవడికి బెదిరింపు?'

కాసేపు నిశ్శబ్దం.

'యేమిటసలు యిలా ఉన్నారు? యివాళ ఆఫీసులో ఏమైనా అయిందా?' వెంకట్రావు మాట్లాడలేదు.

'పోనీ, మీటింగుకి వెళ్లన్లెండి. ఉత్తినే అలా బజారుకెళ్లి యింట్లో కేమన్నా తీసుకొస్తాను.'

'వీల్లేదు.'

'మరయితే యేమిటి వీలుంటుందో చెప్పండి; యింతా తయ్యారయ్యాక యెక్కడికీ వెళ్లకపోతే తోచదు. పోనీ, సినిమాకి వెళ్దామా, లేకపోతే మీ క్రొత్త స్నేహితులెవరో ఫేమిలీ తెచ్చుకున్నారుగా! కాల్ అన్ చేసి వద్దామా?'

వెంకట్రావు కొద్దిగా చలించాడు. దీనికి వీల్లేదనడం యెలా?

'నాకు వెళ్లాలని లేదు!'

'యేం?'

'అదంతే.'

ఉషారాణి కొంచెంసేపు మాట్లాడలేదు. వెంకట్రావులో విజయగర్వం ఆవహిస్తోంది.

'పెళ్లయిన కొత్తల్లో, మనం యిద్దరం స్నేహితుల్లాంటి వాళ్లం. మనలో హెచ్చు తగ్గులంటూ లేవు. ఒకరి అభిప్రాయాన్ని యిష్టాయిష్టాల్నీ మరొకరు గౌరవించాలి' అని కబుర్లు చెప్పింది మీరేగదూ?' ఉషారాణి అడిగింది.

'అదంతా పెళ్లయిన కొత్తల్లో.'

'యేమాత్రం సంకోచించకుండా యెలా అనేస్తున్నారు? రెండేళ్లలోనే అంతా మారిపోయిందన్నమాట!'

'మారిందేంలేదు. ముఖ్యంగా నేను మారలేదు!'

'మారిందల్లా మీరే. యిదివరకు ఆఫీసు నుంచిరాగానే యింట్లో కూర్చొని, నాకన్ని ట్లోనూ అడ్డు పడూ, హాస్యమాడూ, ఏడిపిస్తూ యెంత సర్దాగా ఉండేవారు! యిప్పుడసలు నాతో తిన్నగా మాట్లాడ నైనా మాట్లాడుతున్నారా? మీ చీట్ల పేక, మీ స్నేహితులు తప్పించి యింకో గొడవ పట్టొందా?'

'ఆ ప్రశ్నలన్నీ యిప్పుడు అప్రస్తుతం.'

'యింత దాకా వచ్చింది గాబట్టే, యిప్పుడే యివన్నీ తేలిపోవాలి! యివన్నీ యిప్పుడు కాక పోతే యింకెప్పుడు ప్రస్తుతం? యిదివరకు వద్దన్నా వినకుండా నేను జడ అల్లు కుంటూంటే చూస్తూ ముందు కూర్చొని ముంగురులు ముందుకులాగి, చెంప ల్ని వంకులు దిద్ది అలంకరణలు చేసేవారు; యిప్పుడసలు నేను యెన్నిరకాల స్టయిల్సు మార్చినా మీరు కన్నెత్తిచూస్తున్నారా? యిదివరకట్లా అలంకరించకపోతే పోయె, అసలు మంచో, చెడో ఓ మాట అంటు న్నారా?'

'నాన్సెన్స్!'

'యివాళేమైనా సరే. యీ నాన్సెన్సంతా మీరు భరించాల్సిందే! యివాళ నేను కట్టు కున్న చీర చూశారా? యిది మీరు బొం బాయి వెళ్ళినప్పుడు యెంతో ప్రేమగా నాలుగొందలు డబ్బు పోసికొని తెచ్చింది! యిది కట్టుకున్నప్పుడల్లా నలిపి ఊపిరి సలప కుండా ఉక్కిరిబిక్కిరి చేసేవారు! యివాళ యిది కట్టుకొని అరగంట మీ ముందు నిలబడ్డా నా వంక చూడ్డానికే మనస్క రించడంలేదు!'

వెంకట్రావు ఓ దొంగ చూపు చూశాడు. సమాధానం వెంటనే దొరకలేదు.

'అసలు, మీతో పెళ్ళి కాబోతున్నందుకు యెంత గర్వపడేదాన్నో! అందరూ నాకు రాబోయే చీరలు, నగలు, కార్లు, బంగ ళాలు గురించి అనూయపడితే, నేను 'నా కివేం వద్దు భగవంతుడా, ఆయన సహృద యులు, సరసులు అని విన్నాను, నా కదే కదే చాలు!' అని ప్రార్థించేదాన్ని. మీ నాలుగు డిగ్రీలు, నాలుగంకెల జీతం గురించి నే నెన్నడూ ఆలోచించలేదు! మీకు సంస్కృతి, సాహిత్యంలో అభిరుచి ఉన్నాయనీ, రసికులనీ ఆశపడ్డాను!'

వెంకట్రావు గుటకలు మింగసాగాడు, తను నిజంగానే మారిపోయాడా? తను చేస్తున్నది తప్పా? ప్రశ్నలు లేచాయి.

'అంతెందుకు? నా పుట్టినరోజు యింకో వారంరోజులకి వస్తుందనప్పట్నుంచీ యెన్ని ప్లాన్లు వేసేవారు? పిక్నిక్‌లు, సినిమాలు, యేకాంత విహారాలు! క్రిందటిసారి యెంత సర్దాగా గడిపాం? ఆఫీసుకి సెలవుపెట్టి, ప్రేమించమని ప్రాకులాడే అబ్బాయిలాగా, హోటల్లో లంచ్, జమ్రూద్ లో సినిమా, సాయంకాలం పబ్లిక్ గార్డెన్స్‌లో గుబుర్ల చాటున యేవో పిచ్చి కబుర్లు. రాత్రి రూఫ్ గార్డెన్లో మూన్ లైట్ డిన్నర్, నన్ను సిగ్గుతో ముంచెత్తే లాగ అందరి మధ్యా ఆదేపనిగా చూడ్డం, దొంగదొంగగా తాకడం, నా కిష్టమైనవన్నీ చెప్పకుండా, అనుకోకుండా బహుమతివ్వడం, అన్నీ చేశారే! యీ ఒక్క యేడాదిలో యెంత మార్పు! యివాళ నా పుట్టిన రోజన్న సంగతే గుర్తు లేదు మీకు!, కంఠం రుద్ధమై వణుకుతుంటే రాణి గది లోకి పరుగెత్తింది.

వెంకట్రావుకి ఉన్నట్టుండి దిమ్మెరపోతగా వర్షించినట్టు, ఆ వర్షంలో తను కదల కుండా నిలబడ్డట్టు అయింది. యేం చెయ్యాలో, యేం మాట్లాడాలో తట్టలేదు. ఆరోజు పుట్టినరోజా? యేమో. ఈ తెలుగు తిథులు వారాలు, నెలలు అటూ యిటూ అవుతుంటాయి! ఆలెక్క తెలిసిచావదు!

తలుపు తట్టాడు. 'రాణీ' 'రాణీ' అంటూ, జవాబులేదు.

'రాణీ డార్లింగు!...ఒక్కసారి!'

'పోండి, లోపలికి రానక్కర్లేదు, నాతో మాట్లాడక్కర్లేదు!'

'అలాక్కాదు! ఒక్కసారి నన్ను సమా ధానం చెప్పుకోనీ!'

'మీ సమాధానాలు నాకేం అక్కర్లేదు!'


'ఒక్కసారి! ప్లీజ్... నామాటవిను.'

'ఊ' ఏమిటి?' తలుపులు రెండు చేతుల్తోనూ తీసి అడ్డంగా పట్టుకొని నిల బడి అడిగింది. చీరమార్చుకొంది. జుట్టంతా విడింది. కళ్ళు యెర్రబడ్డాయి. విప్రలబ్ధ నాయికా వేషం లాగుంది.

'నన్ను లోపలికి రానియ్యి' అంటూనే ఆమె బుజాలమీద చెయ్యేసి లోపలికి నడవ బోయాడు. ఆమె విదిలించుకొని ప్రక్కని జేరి తలగడలో మొగం దాచుకొని వెక్కి వెక్కి యేడవసాగింది.

వెంకట్రావు యింకేమన్నా తట్టుకో గలడుగాని, 'కలకంఠి కంటనీరు' భరించ లేడు పైగా తనెరిగుండగా అదే మొట్ట మొదటిసారి రాణి యేడవడం. తను కార ణంగా ఆమె అలా అంతగా బాధపడ్డం తన విద్యా సంస్కారాలకి, సభ్య సంస్కృతులకి గొడ్డలిపెట్టు, చావుదెబ్బ అనుకున్నాడు వెంకట్రావు మతిపోయింది. యేం చెయ్యాలో పాలుపోలేదు. యెలాగన్నాసరే, తనకిష్టమైన వన్నీ త్యాగం చేసయినాసరే, ఆమె బాధకి ఉపశమనం కలగజెయ్యాలని నిర్ణయించు కున్నాడు

'డార్లింగ్, స్వీట్, బేబీ...' నసుగుతూ



అద్భుతమైన
పండుగ
కానుక



ఒక
నేషనల్
ఎక్కో రేడియో కొనండి

మరి Kleertone క్లీర్‌టోన్

ఉపకరణముల మీద ఒక ప్రత్యేక
10% ధరలో తగ్గింపును
పొందండి.

ఇంకా అనేక ఉపకరణములు.
నేడే మీ నేషనల్ ఎక్కో వ్యాపారిని. కలుసుకోండి.

GRA జనరల్ రేడియో అండ్ అప్లయెన్సెస్ లిమిటెడ్.,
బొంబాయి - కలకత్తా - మద్రాస్ - ఢిల్లీ
బెంగుళూర్ - సికిందరాబాద్ - పాట్నా.

NE 176 TL


## ఫెరాప్

ఆమె బుజాలు పట్టుకొని తిప్పబో బోయాడు. విప్పుకొన్న జుట్టంతా సవరించి తల నిమరబోయాడు. వీపుమీద ఓదార్పుగా రాశాడు.

'పోండి!' రాణి తల యెత్తకుండానే కసిరింది.

'అలా అంటే నే నేమైపోవాలి చెప్పు. మర్చిపోయాను, తప్పు ఒప్పుకుంటున్నాగా! లే, ప్లీజ్! నీ యిష్టం వచ్చినమాటలను, పడ్తాను. కాని, యిలా వొద్దు!' వొంచుకున్న మెడమీద పెదాలాన్చి చెవిలో మర్మరించాడు.

రాణి గిరుక్కున వెనక్కి తిరిగింది. వెంకట్రావు కళ్ళలోకి చూసింది. వెంకట్రావు రాణి కళ్ళలోకి చూసి నవ్వాడు.

'నేను వట్టి...వట్టి...నాకు సరైన తిట్లేవీ రావడంలేదు; నువ్వే తిట్టెయ్!' అన్నాడు, చెంపల్ని కట్టేసిన చారల్ని తుడుస్తూ.

'ఛా! నేను పతివ్రతని!' సిగ్గుపడింది రాణి.

'పతివ్రతలు కూడా కొండొకచో తిట్టవచ్చుని అదేదో ఉపనిషత్తులో వ్రాశార్ట. పైగా నువ్వు తిట్టకపోతే నా పాపానికి నిష్కృతి ఉండదు, రాణీ ఉండదు. నా మనసుకి శాంతి అంటూ రాదు. ఉషా, రానేరాదు!' అని దేశవాళీ సినిమాల్లో నాయకులమాదిరి ఆమె ముంజేయిని రెండు చేతుల్లోకీ తీసుకొని నలుపుతూ కళ్ళు మూసుకొని పెదాలు గట్టిగా కొరుక్కున్నాడు. రాణికి నవ్వు విపరీతంగా వచ్చింది. వెంకట్రావూ నవ్వాడు.

'మీరు వట్టి...వట్టి పాపి!' అంది ఉషారాణి.

'హత్తెరికి! యింతాజేసి యింత చప్పతిట్టా!'

'మీరు వట్టి, దుష్టుడు, దుర్మార్గుడు...!'

'అలా మొత్తం కౌరవుల పేర్లన్నీ చదివెయ్యి. అప్పుడుగాని నాకు, ఉపశాంతి కలగదు!'

'అదలా ఉంచి, నేను చెప్పేవన్నీ వింటేనే, ఊరుకొనేది!'

'నీయిష్టం, నీనోటికేది వస్తే అదల్లా చెప్పెయ్యి!'

'నేను యెప్పుడన్నా మా మీటింగులకి

వెళ్లేప్పుడు అడ్డు చెప్పకూడదు!'

'చెప్పను. నువ్వు రోజూ వెళ్లినా అభ్యంతరం లేదు.'

'మన యింట్లోనే మీ టెంగులయితే మీరు మూతి ముడుచుకోకూడదు.'

'ముడుచుకోడం మాటలా ఉంచి, ఛస్తే ఒక్కమాటనను.'

'మిమ్మల్నేదన్నా అడిగితే విసుక్కోకుండా సహాయం చెయ్యాలి!'

'యిహమీదట మీ మండలే నా జీవిత సర్వస్వమనుకుంటాను. పిల్చినా పిలవకపోయినా యేది పడితే అదే సేవజేసేస్తూంటాను!'

'అలా వేళాకోళం చేయకూడదు!'

'చెయ్యను.'

'సాయంకాలం ఆఫీసు నుంచి తిన్నగా యింటికే రావాలి.'

'వస్తాను.'

'యెప్పుడోగాని క్లబ్‌లో గంటకి మించి ఉండకూడదు!'

'మీ సమావేశాలున్నప్పుడు తప్పించి యింకెప్పుడూ అసలు క్లబ్ కెళ్లను!'

'నేను చెప్పే ప్రతీ మాటకీ తలూపకూడదు; అప్పుడప్పుడు మీరు మీలాగే ఉండాలి!'

'అప్పుడప్పుడు నేను నాలానే ఉంటాను!'

'అప్పుడప్పుడు తమాషాగా సర్దాగా నన్నేడిపిస్తుండాలి!'

'నువ్వు తమాషా, సర్దా మూడ్‌లో ఉండేప్పుడు ఏడిపిస్తుంటాను.' ఆ తర్వాత వాళ్లిద్దరూ గట్టిగా నవ్వుకొని, వికాజీస్‌లో భోంచేసి, రెండోఆట సినిమా చూసి రాత్రి ఒంటిగంటకి గూటికిజేరితే జేరారు, అది కధకి అనవసరం.

ఆ మర్నాడు అఖిల ప్రేంనగర్ పురుషజన మహాసభ సాధారణ సమావేశం అత్యవసరంగా జరిగింది. అందరి మొగాలు విచారాన్ని, ఒక విధమైన మౌనాన్ని సూచిస్తున్నాయి. రామశాస్త్రి మొదలు పెట్టాడు.

'సోదరులారా!

కొన్ని అత్యవసర కారణాలవల్ల, యీ సంఘ కార్యకలాపాల్తో సంబంధం పెట్టుకోలేక పోతున్నానని చెప్పడానికి విచారంగా ఉంది. యిహమీదట క్లబ్‌లోనే ఓ గంటకన్నా యెక్కువసేపు ఉండలేనేమో! నన్ను క్షమించండి!'

కొద్ది నిమిషాల్లోనే, అందరి సంగతీ అంతేనన్న సంగతి విదితమైంది. గాఢ ప్రశాంతి అలుముకుంది.

దాన్ని చీలుస్తూ కృష్ణమూర్తి గట్టిగా నవ్వాడు. అంతా, అతనివైపు చూశారు.

'అదికాదండీ! మీరంతా సూటిగా, తిన్నగా వాళ్ల తవ్విన గోతిలోకి దిగారు అన్న సత్యం ప్రకటించాల్సి వచ్చినందుకు విచారిస్తున్నా. మన ఘెరావ్ సంగతి వాళ్లకి తెలిసింది. వాళ్ల కసలు నిన్న నిజంగా సమావేశంలేదు కాని అందరి యిళ్లల్లోనూ అలా నటించి, మన ఆట కట్టించాలని యెత్తు వేశారు వాళ్లు! 'నువ్వు చాలా సరసుడివి, రసికుడివి' అని ఆడదంటే బోల్తాపడని మగాడులేడు. మన యీ బలహీనత నుపయోగించుకొని, అవసరమైతే కన్నీళ్లు జోడించి, మీ చేతులూ కాళ్లూ కట్టేశారు. మీచేత అడ్డమైన ప్రమాణాలూ చేయించారు. మన ఘెరావ్‌కి ఆదిలోనే, భరతం పట్టించారు.'

గట్టిగా నవ్వసాగాడు కృష్ణమూర్తి.

అంతా చిన్నబోయి మొగమొగాలు చూసుకున్నారు. దగ్గరున్న అడ్డమైన పేపర్లూ, మాగజిన్లూ కలియబడి చదివేయసాగారు, అతను చెప్తుందేం వినిపించుకోనట్టు. గాఢ నిశ్శబ్దం అలుముకుంది.

'యివన్నీ మీకెలా తెలుసు!' అసలు మనం ఘెరావ్ చెయ్యబోతున్నామని వాళ్లకెలా తెలిసింది?' కోపంగా అడిగాడు రాజు.

'నా శ్రీమతికి నాకు మధ్య రహస్యాలేం లేవు; అసలు వాళ్లు సమావేశం అవుతున్నారని దొంగవార్త చెప్పింది ఉత్తినే తమాషాకి! మొదట్నుంచీ మేమిద్దరం యీ తమాషా అంతా చక్కగా యెంజాయ్‌చేశాం!'

'ప్రతీ మంచి ఉద్యమానికి యిలాంటి నక్షత్రకులు ఉంటూనే ఉంటారు! సంఘ పురోభివృద్ధికి వేరు పురుగుల్లాంటి యీ నల్లగొర్రెల్ని వెంటనే బహిష్కరించాలి!'

'ఉద్యమం, సంఘం మాట దేవుడెరుగు! ముందు యిలా మాటలు జేరేసే వాళ్లని దూరంగా ఉంచాలి!'

'నన్ను మీరు, ఆమెని వాళ్లూ బహిష్కరించే లోపల యిద్దరం రెండు ఉద్యమాలకి సంఘాలకి రాజీనామా యిస్తున్నాం. మొదట్నుంచీ మా యిద్దరికీ యిలాంటి కార్యక్రమాలంటే ఒక విధమైన అయిష్టత, అసహ్యం. అందువల్లనే, యెవరికీ యిందులో పెద్దప్రమాదకరం లేదనే ఉద్దేశ్యంతో అబద్ధాలు, దొంగమాటలు చెప్పడం జరిగింది. అయినా క్షమించమని వేడుకుంటున్నాను; బై బై' కృష్ణమూర్తి వెళ్లిపోయాడు.

ఆ తర్వాత యింటికి జేరగానే, ఉప్పెనలా రాణిని వాటేసుకుని, 'నిన్న మనం ఆడిన నాటకం చాలా బాగుంది కదూ!' నవ్వాడు వెంకట్రావు.

రాణి మొదట్లో తబ్బిబ్బై కొద్దిసేపటికి నవ్వేసింది.

యెంతటి పెద్ద అవమానమైనా, సరిగ్గా లెక్క చెయ్యనట్టు నటించడంలో, అందరికీ అలా కనబడ్డంలోనే ఆ అవమానం చేసిన వాళ్లకి గట్టి ప్రతీకారం జరుగుతుందని చిన్నప్పుడు యింగ్లీషు పుస్తకంలో చదువుకున్నాడు వెంకట్రావు

(అయిపోయింది)

